పేదల ఇంటి ముంగిటకే వైద్యం



వృద్ధురాలి కళ్లను పరీక్షిస్తున్న వైద్యురాలు



వైద్య శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న సిబ్బంది

ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

ఆనందపురం : జిల్లా, మండల కేంద్రాలకే పరిమితమైన ప్రభుత్వ వైద్య సేవలను ప్రజల ఇంటి ముంగిటకే తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వానిదని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని బోని గ్రామంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించగా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒకప్పుడు వైద్యం అందని ద్రాక్షగా ఉండేదన్నారు. దీంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆలోచన మేరకు వైద్య సేవలను జిల్లా స్థాయి నుంచి మండలాలకు, అక్కడి నుంచి సచివాలయాలకు విస్తరించారన్నారు. ఇంకా మెరుగైన వైద్యం కోసం జగనన్న ఆరోగ్య సురక్ష ఏర్పాటు చేసి ఇంటి వద్దకే వైద్యం అందించే వెసులుబాటు కల్పించారని కొనియాడారు. వైద్యం కోసం గ్రామం దాటి బయటకు వెళ్లకూడదనే ఉద్దేశంతోనే సచివాలయాల పరిధిలోనే వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేసి సిబ్బందిని కూడా నియమిస్తున్నామని, ఇక నుంచి నిరంతర సేవలు అందుతాయని వివరించారు. పిల్లల నుంచి వృద్ధుల వరకూ శిబిరాల ద్వారా వైద్య సేవలు వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సేవలు అందిస్తున్న వైద్యులు, సిబ్బంది, వలంటీర్లను సత్కరించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి పద్మ, వైద్యాధికారి గంగునాయుడు, సర్పంచ్ బోని అప్పలకొండ, భీమిలి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బోని అప్పలనాయుడు, ఎంపీడీవో లవరాజు, తహసీల్దార్ రామారావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బంక సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, నాయకులు బోని సన్యాసినాయుడు, లెంక రాంబాబు, బీఆర్‌బీ నాయుడు, పిన్నింటి వెంకటరమణ, పడాల రాము, కర్రి నాయుడుబాబు, షిణగం అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

అందరికీ సంక్షేమ పథకాలు

తగరపువలస: అర్హతే ప్రామాణికంగా అందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. భీమిలి మండలం మజ్జివలసలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేలాది రూపాయల విలువైన వైద్య పరీక్షలు ప్రజల ముంగిట్లోకి అందిస్తున్న ప్రభుత్వం వైఎస్సార్‌సీపీదే అన్నారు. అవసరమైన వారికి నెట్‌వర్క్ ఆస్పత్రుల ద్వారా దీర్ఘకాలిక వ్యాధులకు ఉచితంగా చికిత్స అందిస్తున్నామన్నారు. అనంతరం ఆయన వైద్యులు, ఆరోగ్య సిబ్బందిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో భీమిలి ఎంపీడీవో వెంకటరమణ, సర్పంచ్ తుపాకుల ఆదిలక్ష్మి, అప్పలరాజు, వైస్ ఎంపీపీ బోని బంగారునాయుడు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గాడు శ్రీను, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు మజ్జి సూరినాయుడు, గాడు వెంకటనారాయణ, మజ్జి శ్రీనివాసరావు, తుపాకుల పైడిరాజు, పల్లా సన్యాసిరావు, తుపాకుల అప్పలస్వామి, సురేష్, పూసర్ల ఎర్రయ్య, వైద్యులు ఏబీ మల్లికార్జునరావు, అజ్మల్, కిరణ్, హిమబిందు, ఫణి, రాజ్‌కుమార్, ఎంఈవో - 2 జయప్రద తదితరులు పాల్గొన్నారు.



మజ్జివలసలో మహిళకు కళ్లద్దాలు, మందులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

ప్రజల ముంగిటకే కార్పొరేట్ వైద్యం

పద్మనాభం: జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజల ముంగిటకే కార్పొరేట్ వైద్యం అందిస్తున్నట్టు ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని పొట్నూరులో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్పొరేట్ వైద్యం కోసం పట్టణాలకు వెళ్లకుండా ప్రజల చెంతకే మెరుగైన వైద్యం అందించేందుకు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చర్యలు చేపట్టారని కొనియాడారు. మంచి జరిగిందనుకుంటేనే తమకు ఓటేయాలని అడిగే దమ్మున్న వ్యక్తి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. అనంతరం వైద్యులు, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలను ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె.వేణుగోపాల్, సర్పంచ్ బేపల భవానీ, ఎంపీటీసీ సభ్యురాలు తోనంగి దివ్య, వైఎస్సార్ సీపీ నాయకులు బేపల గురునాయుడు, అవనాపు బంగారు నాయుడు పాల్గొన్నారు.



పొట్నూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

సీఎం జగన్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం



రేవిడిలో సీఎం జగన్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న ఆటో డ్రైవర్లు

పద్మనాభం: వాహన మిత్ర పథకం కింద తమ ఖాతాల్లో డబ్బులు జమ కావడంతో మండలంలోని రేవిడి జంక్షన్లో జట్లమ్మ తల్లి ఆటో స్టాండ్ సభ్యులు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఫ్లెక్సీకి శనివారం క్షీరాభిషేకం చేశారు. ఎంపీటీసీ సభ్యుడు సీర సూరప్పడు, సచివాలయ కన్వీనర్లు ఒమ్మి పైడినాయుడు, కర్రి పూర్ణిమ, వైఎస్సార్ సీపీ నాయకులు కర్రి శ్రీను, మరగడ వెంకటేష్ పాల్గొన్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాలకు రాట



ఉత్సవాలకు రాట వేస్తున్న భక్తులు

తగరపువలస: జీవీఎంసీ రెండో వార్డు సంతపేట గొల్లవీధిలో నిర్వహించనున్న శరన్నవరాత్రి ఉత్సవాలకు ఎస్‌బీటీ యూత్ శనివారం రాట వేశారు. కార్యక్రమంలో అక్కరమాని లోవరాజు, దుక్క కృష్ణ, చేట్ల రమణ, సారిపల్లి రాంబాబు, దుక్క అప్పలనాయుడు, బి.వెంకటరావు, గోపి, ఆనంద్, రాజేష, నరసింగ్‌రాజు, అశోక్, సురేష్, రమణ, నూకరాజు, జె.శ్రీను, చిన్న, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

కుళాయిల పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న ముకుందపురం సర్పంచ్ కలిమి గంగరాజు

ఆనందపురం : మండలంలోని ముకుందపురంలో ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేయడానికి స్థానిక సర్పంచ్ కలిమి గంగరాజు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలజీవన్ మిషన్ నిధులు రూ.14 లక్షలు మంజూరయ్యాయని చెప్పారు. కార్యక్రమంలో వైస్ సర్పంచ్ దొంతల శ్రీను, నాయకులు మచ్చ సన్యాసప్పడు, దొంతల పెంటయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణం తొలగింపు

ఆనందపురం : మండలంలోని వేములవలస పంచాయతీ పరిధిలో అక్రమ నిర్మాణాన్ని శనివారం పంచాయతీ సిబ్బంది తొలగించారు. వేములవలస బీసీ కాలనీలో కోరాడ సన్యాసిరావు అనే వ్యక్తి అనుమతి లేకుండా మూడో అంతస్తు నిర్మించాడు. అలాగే పక్కనే గల మల్లెపు నాగేశ్వరరావు ప్లాటుకు సంబంధించి మూడు అడుగుల మేర స్థలాన్ని ఆక్రమించాడు. ఈ మేరకు అధికారులకు ఫిర్యాదు అందగా విచారణ జరిపారు. ఆక్రమణ బయటపడడంతో శనివారం అక్రమ నిర్మాణాన్ని తొలగించామని పంచాయతీ కార్యదర్శి నరిసింగరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలు ఎవరు చేపట్టినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సముద్ర పరిశోధనలపై సదస్సు

కొమ్మాది: సముద్ర వనరులు, ఆక్వా కల్చర్ రంగంలో పరిశోధనలు, వ్యాపార అవకాశాలపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక సదస్సు నిర్వహించారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ, సెంట్రల్ ఫిషరీస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ అండ్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్‌తో కలిసి సంయుక్తంగా గీతంలో సదస్సు నిర్వహించారు. శాంతి స్వరూప్ బట్నాఘర్ అవార్డు గ్రహీత, గీతం డీన్ ప్రొఫెసర్ కృష్ణ, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

అనధికార నిర్మాణాల కూల్చివేత



అనధికార నిర్మాణాలు కూల్చివేసిన ప్రదేశం

కొమ్మాది: జీవీఎంసీ 8వ వార్డు రుషికొండలో రెవెన్యూ అధికారులు అనధికారిక నిర్మాణాలపై ఉక్కుపాదం మోపారు. రుషికొండ సర్వే నంబర్ 1/1, 1/6లో గల ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించి నాలుగు షెడ్లు నిర్మించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు సచివాలయ సిబ్బందితో కలిసి వీఆర్‌వో జగదీష్ అనధికార నిర్మాణాలను శనివారం తొలగించారు. ఇక్కడ మళ్లీ నిర్మాణాలు చేపడితే ఆక్రమణదారులపై కేసులు నమోదు చేయిస్తామని హెచ్చరించారు.

సామాజిక భవనాలు నిర్మించాలని వినతి



వైవీ సుబ్బారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నగరాలు కార్పొరేషన్ చైర్‌పర్సన్ పిల్లా సుజాత, నాయకులు

కొమ్మాది: తమ సామాజిక వర్గాలకు భవనాలు నిర్మించాలని పలువురు నాయకులు ఎండాడలో గల వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో రీజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డిని కలిసి శనివారం వినతి పత్రాలు అందజేశారు. నగరాల సామాజిక వర్గానికి భవనం మంజూరు చేయాలని రాష్ట్ర నగరాల కార్పొరేషన్ చైర్‌పర్సన్ పిల్లా సుజాత కోరారు. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో విశాఖ జిల్లా నగరాల సంఘం అధ్యక్షుడు పోతిన వెంకటరావు, కార్యదర్శి జగ్గపిల్లి అప్పలరాజు, పోతిన హనుమంతు, పోతిన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రెడ్డి సామాజిక వర్గం కోసం స్థలం, భవనం మంజూరు చేయాలని రెడ్డి సామాజికవర్గ నాయకులు వైవీ సుబ్బారెడ్డికి వినతిపత్రం అందజేశారు. భీమిలి నియోజకవర్గంలో సుమారు 30 వేల ఓట్లు రెడ్డి సామాజిక వర్గం వారివని, మా అవసరాల కోసం భవనం మంజూరు చేయాలని కోరారు. పార్టీ జిల్లా సెక్రటరీ జీరు వెంకట రెడ్డి, 2వ వార్డు ఇన్‌చార్జి శిల్లా కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీరు వెంకటరెడ్డిని సుబ్బారెడ్డి సత్కరించారు.

జీవీఎంసీ 4వ వార్డు ఉప్పాడలో శిథిలావస్థకు చేరుకున్న కల్యాణ మండపం పునర్నిర్మించాలని వార్డు కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు కోరారు. వర్షాకాలంలో పెళ్లిళ్లు చేసుకోవడానికి స్థానిక మత్స్యకారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.

దళితులకు వసతులు కల్పించండి

తగరపువలస: భీమిలి నియోజకవర్గంలో దళితులకు కల్యాణ మండపం, సామాజిక భవనాలు నిర్మించడంతోపాటు భవిష్యత్‌లో నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర రీజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డికి నాయకులు శనివారం వినతిపత్రం అందించారు. ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఉత్తరాంధ్ర జిల్లాల యూత్ కో ఆర్డినేటర్ ముత్తంశెట్టి శివనందీష్, దళిత సంఘాల నాయకులు భాగం గోపాల్, జీవీ రమణ, పందిరి విజయ్‌కుమార్, సిమ్మల ప్రసన్న పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షునిగా 'మీసాల'



రామునాయుడిని సత్కరిస్తున్న బీజేపీ నాయకులు

ఆనందపురం : ఆనందపురం మండల బీజేపీ అధ్యక్షునిగా అదే గ్రామానికి చెందిన మీసాల రాము నాయుడుని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు పీవీవీ ప్రసాద్ రావు పట్నాయిక్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఉప్పాడ అప్పారావు ఆధ్వర్యంలో వెల్లంకి గ్రామంలో శనివారం పార్టీ సమావేశం నిర్వహించారు. ఉపాధ్యక్షులుగా గంగ్రెడ్డి వెంకటరావు, పి.సాయిరమేష్, మల్లారపు కృష్ణ, ప్రధాన కార్యదర్శులుగా కె.వి.సూర్యనారాయణ, బంక సీతంనాయుడు, కోశాధికారిగా పోతిన జీవన్ సంతోష్ నియమితులయ్యారు.

జూలో సందడి



వన్యప్రాణుల వేషధారణలో చిన్నారులు



ఎన్‌క్లోజరు వెలుపల తిరుగుతున్న కనుజు

వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా ఇందిరాగాంధీ జూ పార్కు సందడిగా మారింది. ఈ నెల 2న ఈ వారోత్సవాలు ప్రారంభమైన విషయం తెలిసిందే. పిల్లలు, పెద్దలకు వన్యప్రాణులకు సంబంధించిన అంశాలపై పోటీలు జరిపారు. ఇందులో భాగంగా శనివారం పిల్లలకు ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించారు. దీంతో చిన్నారులను వివిధ వన్యప్రాణుల వేషధారణలో అలరించారు. ఈ సందర్భంగా జూ క్యూరేటర్ నందనీ సలారియా మాట్లాడుతూ వన్యప్రాణి వారోత్సవాలు ముగింపు సందర్భంగా ఆదివారం జూలో మారథాన్ నిర్వహించనున్నామన్నారు. - ఆరిలోవ



జూలో ఓ బాలుడు

పరిశోధనలపై ఆసక్తితో ఉజ్వల భవిత



భీమిలి కేజీబీవీలో ఇస్రో శాస్త్రవేత్తలు

తగరపువలస: విద్యార్థి దశ నుంచే పరిశోధనలపై ఆసక్తి పెంచుకోవాలని ఇస్రో శాస్త్రవేత్తలు జి.అప్పన్న, రామాంజనేయులు, హర్షిత, మానస, శ్రీనివాసులు తదితరులు సూచించారు. శనివారం సాయంత్రం వీరు భీమిలిలోని గొల్లలపాలెం కేజీబీవీని సందర్శించి దాకమర్రి రఘు కళాశాలలో జరుగుతున్న కార్యక్రమాలను వివరించారు. విద్యార్థినులు అబ్దుల్ కలాం, కల్పనా చావ్లా వంటి శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సమగ్ర శిక్ష అభియాన్ కో ఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు, జీసీడీవో ఖలీషా బేగం, ప్రిన్సిపాల్ గంగాకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

పద్మనాభం: ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సీఐ సన్యాసినాయుడు సూచించారు. పద్మనాభం జంక్షన్‌లో శనివారం సాయంత్రం ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి ఆటో నడపరాదని సూచించారు. డ్రైవర్లందరికీ డ్రైవింగ్ లైసెన్సు తప్పనిసరిగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

త్వరలోనే మారిటైం హెరిటేజ్ కాంప్లెక్స్ ఏర్పాటు

తాటిచెట్లపాలెం: విశాఖపట్నం పోర్ట్ అథారిటీ(వీపీఏ) 90వ ఆవిర్భావ దిన వేడుకలు శనివారం పోర్ట్ వ్యాపార భాగస్వాములు, ఉద్యోగుల మధ్య పోర్ట్ గెస్ట్‌హౌస్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి పోర్ట్ చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు మాట్లాడుతూ పోర్ట్ వ్యాపార భాగస్వాముల సలహాలతో త్వరలోనే మారిటైం హెరిటేజ్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీని సందర్శనకు నగర పౌరులకు కూడా అవకాశం కల్పిస్తామని చెప్పారు. ఈ కాంప్లెక్స్‌లో 90 ఏళ్ల కాలంలో పోర్ట్‌లో వినియోగించిన వస్తువులు, పురాతన వస్తువులతోపాటు 90 వసంతాల పోర్ట్ ప్రయాణాన్ని వివరించే ఫొటోలతో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. పోర్ట్ డిప్యూటీ చైర్మన్ దుర్గేష్‌కుమార్ దూబే, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ స్వామి పాల్గొన్నారు.

ఘనంగా ఘంటసాల శతాబ్ది వేడుకలు

మద్దిలపాలెం: ఘంటసాల శతాబ్ది వేడుకలు మద్దిలపాలెం కళాభారతి శనివారం ఘనంగా జరిగాయి. చెన్నైకి చెందిన కళా ప్రదర్శిని సంస్థ వ్యవస్థాపకులు ఘంటసాల కోడళ్లు పార్వతీరవి, కృష్ణకుమారిరత్నల ఆధ్వర్యంలో వేడుక నిర్వహించారు. ఘంటసాల ఆలపించిన మధురగేయాలకు పార్వతీ రవి ఘంటాల నృత్య నిర్దేశకత్వంలో అలరించాయి. ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఘంటసాల స్మారక పురస్కారాలను నాట్య గురువులు ఏబీ బాలకొండలరావుకు, వేదాంతం రామలింగ శాస్త్రిలకు అందజేశారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ సంగీత సరస్వతి ముద్దు బిడ్డగా ఘంటసాల వేంకటేశ్వరరావు ఖ్యాతికెక్కారన్నారు. కార్యక్రమంలో రసజ్ఞ వేదిక అధ్యక్షుడు డాక్టర్.జి.రఘురామారావు, డాక్టర్. సయ్యద్ రెహ్మతుల్లా, జాన్ మాస్టార్, ఘంటసాల స్పోర్ట్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు చెన్నా తిరుమలరావు, ఎంవీ నాగేశ్వరరావు పాల్గొన్నారు. అంతుకుముందు శివమణి తన డ్రమ్స్ విన్యాసంతో ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. శివమణి డ్రమ్స్ వాయిద్యానికి ఆడిటోరియం మార్మోగిపోయింది.

విత్తన బంతులతో పర్యావరణ పరిరక్షణ

భీమునిపట్నం: ప్రస్తుతం పర్యావరణం సక్రమంగా ఉండాలంటే తప్పనిసరిగా అన్ని ప్రాంతాల్లోనూ మొక్కలు నాటాలని, అందుకోసం విత్తనాలు చల్లాల్సిన అవసరం ఉందని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ గంగాకుమారి అన్నారు. ఎకో వైజాగ్‌లో భాగంగా గ్రీన్ క్లైమేట్ టీం సహకారంతో విద్యార్థినులు శనివారం విత్తన బంతులు తయారు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో పర్యావరణం చాలా వరకు దెబ్బతినడంతో సరిగ్గా వర్షాలు కురవకపోవడంతోపాటు వేసవిని తలపించే విధంగా ఎండలు మండుతున్నాయన్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే మరికొంత కాలానికి తాగడానికి నీరు దొరకని పరిస్థితి నెలకొంటుందన్నారు. భవిష్యత్ కోసం విత్తన బంతులు తయారు చేసి ఖాళీ ప్రాంతాలు, అడవి, కొండల్లో చల్లాలని సూచించారు. పలు చెట్ల విత్తనాలతో విద్యార్థినులు తయారుచేసిన బంతులను అన్ని ప్రాంతాల్లోనూ చల్లుతామన్నారు. ఉపాధ్యాయినులు ఆర్.కీర్తి, కె.యశోద, కుసుమ కిరణ్, పి.శాంతి, గ్రీన్ క్లైమేట్ టీం కార్యదర్శి జె.వి.రత్నం పాల్గొన్నారు.

సందడిగా అంతరిక్ష వేడుకలు



ఇస్రో వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

తగరపువలస: భీమిలి మండలం దాకమర్రి రఘు ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న ప్రపంచ అంతరిక్ష వేడుకలకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వేలాది మంది విద్యార్థులు తరలివచ్చారు. మూడో రోజైన శనివారం ఇస్రో శాస్త్రవేత్తలు ఏర్పాటు చేసిన క్విజ్ పోటీలో 1,450, వ్యాసరచనలో 985, పోస్టర్ ప్రజెంటేషన్‌లో 310, చిత్రలేఖనంలో 1,860 మంది కలిపి మొత్తం 4,605 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రాకెట్ ప్రయోగాలు, అంతరిక్ష పరిశోధనలకు సంబంధించి శాస్త్రవేత్తలు విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. రఘు విద్యాసంస్థల చైర్మన్ కలిదిండి రఘు, షార్ ఆర్గనైజింగ్ సబ్ కమిటీ చైర్మన్ జి.అప్పన్న పర్యవేక్షించారు. అంతరిక్ష వారోత్సవాల ముగింపు కార్యక్రమం ఆదివారం జరగనుంది. ఈ ముగింపు కార్యక్రమానికి డీఆర్‌డీవో నేవెల్స్ సిస్టమ్స్ మెటీరియల్ డైరెక్టర్ వై.శ్రీనివాసరావు, జేఎన్‌టీయూ విజయనగరం వీసీ కె.వెంకట సుబ్బయ్య, ఇస్రో చీఫ్ జనరల్ మేనేజర్ పి.వెంకటరెడ్డి తదితరులు హాజరుకానున్నారు.

విద్యార్థులకు బహుమతులు

అంతరిక్ష వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన పోటీల విజేతలకు బహుమతులు అందించారు. వ్యాసరచనలో చిట్టివలస జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని టి.హర్షిణి రెండో స్థానం, కె.యామిని మూడో స్థానంలో నిలిచారు. సీహెచ్ యశ్వంత్ కన్సోలేషన్ బహుమతి గెలుచుకున్నారు. చిత్రలేఖనంలో పి.గణేష్ మొదటి బహుమతి, పి.కావ్య మూడో బహుమతి, జె.దుర్గా శ్రావణి కన్సోలేషన్ బహుమతి గెలుచుకున్నారు. వీరిని ప్రధానోపాధ్యాయుడు పొట్నూరు మురళీమోహనరావు, ఉపాధ్యాయుడు పక్కి నాగేశ్వరరావు అభినందించారు. భీమిలి కేథరిన్ జూనియర్ కళాశాల విద్యార్థిని చిల్ల శ్రావణి వ్యాసరచనలో రెండో బహుమతి గెలుచుకుని ఇస్రో శాస్త్రవేత్త జి.అప్పన్న చేతుల మీదుగా బహుమతి అందుకున్నారు. ఈమెను కేథరిన్ విద్యాసంస్థల డైరెక్టర్ ఆలీవర్ ఆర్ రాయి, ప్రిన్సిపాల్ కేకే నాయుడు, ఉపాధ్యాయుడు రాఘవేంద్ర అభినందించారు.



బహుమతులు గెలుచుకున్న చిట్టివలస విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఉపాధ్యాయుల ప్రోత్సాహం భేష్

తగరపువలస: జీవీఎంసీ ఒకటో వార్డు బంగ్లామెట్ట ప్రాథమిక పాఠశాలను శనివారం తరళ్ జోనల్ కో ఆర్డినేటర్ ఎం.శ్యామల సందర్శించారు. 3, 4, 5 తరగతుల విద్యార్థులకు నిర్వహిస్తున్న తరళ్ కార్యక్రమాన్ని పరిశీలించారు. బోధనాభ్యసన సామగ్రితో టీచింగ్ నోట్స్ తయారు చేసుకుని బోధిస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థులు ప్రారంభ అక్షర స్థాయి నుంచి వాక్యాల స్థాయికి చేరుకుని పాఠ్యాంశాలను చక్కగా చదవగలుగుతున్నారని అభినందించారు. ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు సహకారం అందిస్తున్నట్టు గుర్తించారు. గణితంలో చతుర్విధ ప్రక్రియల సాధనను పరిశీలించారు. తెలుగు మైండ్ మ్యాపింగ్‌పై కీలక విషయాలు రాబట్టారు. తరళ్ డైరీలను పరిశీలించారు.